జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 27 మార్చి 2026 పేజీలు : 14





2 లో..

## ద్వారకుంటలో మిన్నంటిన రామనామ స్మరణ

## నాడు యూరియా కోసం.... నేడు గ్యాస్ కోసం పడికాపులు.

**నడిగూడెం, మార్చి 26, ప్రజా జ్యోతి:**
గతంలో యూరియా కోసం సోసైటీ కార్యాలయం వద్ద ఎదురుచూసిన అన్నదాతల తరహాలోనే,



ఇప్పుడు గ్యాస్ వినియోగదారులు గోడౌన్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గ్యాస్ బుక్ చేసి 10 రోజులు గడుస్తున్నా ఓటీపీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కొరత కారణంగా గంటల తరబడి లైన్ లో వేచి చూడాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీ కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక
# సదుపాయాలు కల్పించాలి

**నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



:సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని కేసారం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

2 లో..



## విభేదాలు పక్కన పెట్టి... మిర్యాలగూడ అభివృద్ధికి కలిసి రావాలి..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

2 లో..

## విద్యార్థులు ఉన్నత
# లక్ష్యాలను సాధించాలి

రోడ్డును విని యోగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలి
రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అరైవ్ - అలైవ్ ఉద్యమం
తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు
సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహా



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి):**

ఉజ్వలమైన,ఉన్నతమైన లక్షాలను ఎంచుకుని నిరంతరం కృషి చేస్తే మంచి విజయాలు వస్తాయని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.పాఠశాలలు దేవాలయాలని, తరగతి గదులు ప్రయోగశాలలని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గురువారం దురాజ్ పల్లిలోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ నందు చివ్వెంల పోలీసులు,షీ టీమ్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .విద్యార్థులను ఉద్దేశించి మంచి లక్ష్యాలు ఎంచుకోవ డం,ప్రణాళికతో చదువుకోవడం,చెడు అలవాట్లకు దూరంగా ఉండటం,రోడ్డు భద్రత,సైబర్ మోసాలు లాంటి అంశాలపై అవగాహన కల్పించారు .మంచి ప్రణాళిక పెట్టుకుని చదవాలన్నారు.ప్రస్తుత సమాజంలో రోడ్డు ప్రమాదాలు,సైబర్ మోసాలు, డ్రగ్స్ వినియోగం...మిగతా 2లో

# ద్వారకుంటలో మిన్నంటిన రామనామ స్మరణ:

### నేడే సీతారాముల కళ్యాణ మహోత్సవం

**కోదాడ రూరల్, మార్చి 26( ప్రజాజ్యోతి) :**

మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ గణపతి పార్వతీ చంద్రమౌళీశ్వర సీతారామచంద్ర స్వామి ఆలయం ఆధ్యాత్మిక





శోభతో విరాజిల్లుతోంది. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి నిర్వహించిన జలాభిషేకం కార్యక్రమం కనులపండువగా సాగింది.దేవాలయ చైర్‌పర్సన్ ముంద్రా రంగనాయకమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మంగళవాయిద్యాల నడుమ,భక్తిశ్రద్ధలతో మహిళలు పవిత్ర జలబిందెలను నెత్తిన ధరించి బొడ్రాయి వద్ద నుండి ఆలయం వరకు ఊరేగింపుగా తరలివచ్చారు.అనంతరం ఆ పవిత్ర జలాలతో శ్రీరాముని విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

**విద్యుత్ కాంతులతో ముస్తాబైన రామాలయం**

ఈరోజు జరగనున్న శ్రీరామనవమి వేడుకల కోసం శ్రీ కోదండరామ స్వామి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించడంతో, రాత్రి వేళ దేవాలయం ధగధగలాడుతూ భక్తులను ఆకట్టుకుంటోంది. గ్రామంలో ఎటు చూసినా తోరణాలు, భక్తి గీతాలతో పండుగ వాతావరణం నెలకొంది.నేటి ఉదయం శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎండ వేడిని దృష్టిలో ఉంచుకుని షామియానాలు, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలను సిద్ధం చేశారు.?ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, మహిళలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలి

నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని కేసారం వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌళిక సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో రెవెన్యూ,మున్సిపల్,హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు.పట్టణ ప్రజల కోసం నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లలో మౌళిక సదుపాయాలు తాగునీరు,విద్యుత్ మొదలైన సదుపాయాలను నెల రోజుల్లో పూర్తిచేయాలని సంబందిత కాంట్రాక్టర్ ఆదేశించారు. వాటర్ ట్యాంక్ లకు కనెక్షన్ల పనులు పూర్తి చేసి నీటిసరఫరా జరిగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధార్థ, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విభేదాలు పక్కన పెట్టి... మిర్యాలగూడఅభివృద్ధికి కలిసి రావాలి..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### మొదటి మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మిర్యాలగూడ, మార్చి 26,( ప్రజాజ్యోతి ):**





విభేదాలు పక్కన పెట్టి మిర్యాలగూడ అభివృద్ధికి సామరస్యంతో కలిసికట్టుగా ప్రజాప్రతినిధులంతా కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన పాలకవర్గం పగ్గాలు చేపట్టిన తర్వాత గురువారం ఏర్పాటు చేసిన మొట్టమొదటి బడ్జెట్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన మైసమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.పట్టణంలోని 48 వార్డులకు చెందిన కౌన్సిలర్లు అందరూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పనులు,నిధుల కేటాయింపులో ఇలాంటి వివక్షతకు తావు లేకుండా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పట్టణంలో మౌలిక వసతుల కల్పన, పారిశు ద్ధ్యం, సుందరీకరణ పై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా వేసవిలో ఎలాంటి తాగునీటి ఎద్దడి, లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలు లేకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజాప్రతినిధులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ గుడిపాటి శిరీష నవీన్,డి. ఇ వెంకన్న, టి ఎం సి బక్కయ్య, జ్ఞానేశ్వరి, కౌన్సిలర్లు,వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**రోడ్డును వినియోగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలి**

**రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే అరైవ్ - అలైవ్ ఉద్యమం**

**తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలు**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ**

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన సమస్యగా ఉన్నాయని,వీటి నిర్మూలనకు పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు.యువత,పౌరులు భాగస్వామ్యం కావాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలు నివారించడం,రోడ్డు ప్రమాదంలో ఏ ఒక్కరు మరణించకుండా సురక్షితంగా గమ్యం చేరడం,రోడ్డు భద్రతా నియమాలు తెలియజేయడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహాఉద్యమం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మానవ తప్పిదాల వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదనేది పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు.పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదం,నేరమని అన్నారు.రోడ్డు భద్రత గురించి తల్లిదండ్రులకు పిల్లలకు వివరించి సేఫ్టీ డ్రైవింగ్,డిఫెన్సివ్ డ్రైవింగ్ పట్ల చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు.ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించకపోతే రోడ్డు ప్రమాదాలకు గురవుతారని,రోడ్డుపై వెళ్ళేటప్పుడు డిఫెన్సివ్ డ్రైవింగ్,డిఫెన్సివ్ వాకింగ్ చేయాలన్నారు.రోడ్డుపై చుట్టూ ఉన్న పరిసరాలు,ప్రమాదాలు,అడ్డంకులు గమనిస్తూ ముందుకు వెళ్లాలి అన్నారు.అతివేగంగా వాహనాలు నడపవద్దని కోరారు.హెల్మెట్ ధరించాలని,సీటు బెల్టు పెట్టుకోవాలని అన్నారు.దేశ రక్షణలో చనిపోయే వారికంటే రోడ్డు ప్రమాదాలలో చనిపోయే వారి సంఖ్య ఎక్కువ అని గుర్తు చేశారు.డ్రగ్స్ లాంటి వాటికి అలవాటు పడవద్దని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.సమాజంలో డ్రగ్స్ అనేక రకాల రూపంలో దొరుకుతున్నాయని,దీనిని నిర్మూలించాల్సిన భద్రత యువతపై ఉందని,దీని సమాచారం పోలీసు వారికి తెలియజేయాలని కోరారు.సాంకేతికత అభివృద్ధి చెందిన కొద్దీ సైబర్ మోసగాళ్లు కొత్త తరహాలో ప్రజలను మోసగించి ఆర్థిక నష్టాలు కలిగిస్తున్నారని అన్నారు.అపరిచితులు ఏదైనా బహుమతులు ఉన్నాయని ఆశ చూపితే అత్యాశకు పోవద్దన్నారు. వ్యక్తిగత సమాచారం అపరిచితులకు ఇవ్వవద్దని సూచించారు. ఇంటర్నెట్ నందు నకిలీ వెబ్సైట్ దర్శనమిస్తున్నాయని, వాటిల్లో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకున్నట్లయితే అవి సైబర్ మోసగాళ్ల చేతికి వెళ్లి ఆర్థిక నష్టాలు కలుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం, పోలీస్ కళా బృందం వారు విద్యార్థుల రక్షణ, సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, షీ టీమ్ ఎస్ఐ నీలిమ, ఎమ్మెస్సార్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహనీయుల జయంతి జ్ఞాన,పాదయాత్రను జయప్రదం చేయండి






భువనగిరి,మార్చ్ 26

(ప్రజాజ్యోతి)ఏప్రిల్,మాసం లొ మహనీయుల జయంతి ఉత్సవాలలో భాగంగా యాదాద్రి, భువనగిరి జిల్లా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన ఉద్యమ కెరటం శ్రీకాంత,చారి స్వస్థలం పొడిచేడు గ్రామం నుండి 22 గ్రామాల,మీదుగా యాదాద్రి భువనగిరి,జిల్లా కేంద్రం వరకు పాదయాత్ర నడుస్తుందని ముగింపు,భువనగిరిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ముగుస్తుంది,సుమారు, 72,కిలో కిలోమీటర్ల ,మహా జ్ఞాన పాదయాత్ర చేపడుతు న్న కార్యక్రమానికి అందరూ భాగస్వాములు కావాలని, ఏప్రిల్ (10, 11 ,12 ,13,14,వరకు మహనీయుల,జ్ఞాన పాదయాత్రను తెలంగాణ పొలిటికల్ యువజన సమితి,ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.కావున యువత మేధావులు అందరూ కలిసి ఇట్టి కార్యక్ర మాన్ని విజయవంతం చేసి యువత ప్రభావం ఈ సమాజానికి తెలిసేలా చేయాలని కోరారు.అలాగే భువనగిరి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు గ్రంథాలయ,చైర్మన్ అవేస్ చిస్తి మాజీ,మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ లకు,కరపత్రాలు ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తంగళ్ళపల్లి గిరిధరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు అసెంబ్లీ అధ్యక్షులు నమోజ్ రాజు చారి,కొంగరీ మహేష్,తొర్రి సురేష్ పడిగం శ్రీనివాస్ కుంచం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ నిధులపై పిడిఎస్‌యూ పోరాటం... పోచంపల్లిలో బంద్

భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (ప్రజాజ్యోతి)

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ భూదాన్ పోచంపల్లిలో విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థులు తరగతులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. నిధుల విడుదలలో ఆలస్యం వల్ల ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని నాయకులు ఆరోపించారు. వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొలను మోహన్ రెడ్డి, ముషం ప్రవీణ్, అనిల్, చరణ్, వినయ్ కుమార్, ఉమేష్, వెంకటేష్, వర్షిత, కీర్తన, తులసి, తేజస్విని పాల్గొన్నారు.



# ప్రవేశ పరీక్ష ఏదైనా... వెంపటి ప్రాథమిక పాఠశాల ప్రభంజనం

## 35 మందిలో 28 మంది అర్హత -- అద్భుత ఫలితాలు

## గురుకుల ప్రవేశ పరీక్షలో వెంపటి విద్యార్థుల సత్తా

## పల్లె పాఠశాల నుంచి ప్రతిభావిస్ఫోటనం

## విద్యార్థుల విజయంతో గ్రామంలో ఆనంద వాతావరణం

## ఉపాధ్యాయుల కృషికి ఘన ఫలితం

తుంగతుర్తి, మార్చి 26,(ప్రజా జ్యోతి):

ప్రవేశ పరీక్ష ఏదైనా వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రభంజనం సృష్టిస్తున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలల్లో 5 వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాల్లో వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి 35 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయగా ,వారిలో 28 మంది విద్యార్థులు అర్హత సాధించి జిల్లాలోని ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఇది పాఠశాల ఉపాధ్యాయుల కృషి,విద్యార్థుల పట్టుదల,తల్లిదండ్రుల సహకారం కలిసి సాధించిన విజయం. ఈ మేరకు గురువారం పాఠశాలలో అభినందన



కార్యక్రమం నిర్వహించి విద్యార్థులను అభినందించారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనరసమ్మ మాట్లాడుతూ... మా పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయము మాకు మా పాఠశాలకు ఎంతో గర్వకారణమని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్నప్పటికీ పిల్లలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని ఉన్నత లక్ష్యాలను చేరగలరని మరోసారి నిరూపించారని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, నిరంతర సాధనతో ఈ ఫలితాలను సాధించినట్లు తెలిపారు.తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ఆసక్తి చూపడం వల్లే ఈ ఈ విజయం సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించేందుకు పాఠశాల తరపున అన్ని విధాల కృషి చేస్తామని అన్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులకు పునాది స్థాయి నుంచే సరైన మార్గదర్శనం,సాధన,పరీక్షలపై అవగాహన కల్పించడం ద్వారా ఈ ఫలితాలు సాధించగలిగామని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ పెద్దలు ఈ విజయాన్ని ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ విజయంతో వెంపటి పాఠశాల జిల్లా స్థాయిలో ఒక ఆదర్శ పాఠశాలగా నిలిచిందని అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్,మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు,గట్టు మాధవి, నిమ్మరబోయిన నవీన, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోతు కృష్ణ,రామణ బోయిన మౌనిక, అబ్బగాని మంజుల,శీలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో గ్రామాన్ని తీర్చిదిద్దుతాం

## ఎండాకాలం నీటి ఎద్దడి తలెత్తకుండా పాలకవర్గ సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని...

## సర్పంచ్ వాడకుప్పల ఉమా లింగయ్య యాదవ్

అనంతగిరి మార్చి 26 (ప్రజాజ్యోతి):

మండలంలోని శాంతినగర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించారు.ఈ గ్రామసభకు గ్రామ సర్పంచ్ వాడకుప్పల ఉమా లింగయ్య యాదవ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వాడకుప్పల ఉమా లింగయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రాధాన్యతల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు.ప్రధానంగా ఎండాకాలం నీటి ఎద్దడి తలెత్తకుండా పాలకవర్గ సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.తాగునీరు,మురుగు కాల్వల నిర్మాణం,వీధి దీపాల ఏర్పాట్లకు కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను క్రమంగా పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా ప్రజల సహకారంతో తీర్చిదిద్దుతామని తెలిపారు.ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన పేదలకే అందేలా కృషి చేస్తామని తెలిపారు.నూతన పాలకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధి కోసం నిత్యం ప్రజా మౌలిక సమస్యలపై పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి సతీష్,ఉప సర్పంచ్ గరిడేపల్లి స్వాతి చంద్రయ్య,వార్డు సభ్యులు విష్ణు,అక్బర్,సుగుణ,లక్ష్మి,వెంకటేశ్వర్లు,నరేష్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ భద్దం కృష్ణా రెడ్డి,రాఘవరెడ్డి,ఖాజబీ,హనుమా రెడ్డి,రవి, శెట్టి నారాయణ,నీలం కృష్ణా,భాషా తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ పోరాట యోధుడికి నివాళి... కేంద్ర విధానాలపై విమర్శలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (ప్రజాజ్యోతి):**

కేంద్ర బిజెపి ప్రభుత్వంలోని ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నాయకులు పిలుపునిచ్చారు. అమరజీవి కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా, స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ మల్లారెడ్డి భూమి కోసం, పేద రైతుల హక్కుల కోసం, వ్యవసాయ కూలీల స్వరాజ్యాన్ని రక్షించడానికి జీవితాంతం పోరాడిన నాయకుడని గుర్తుచేసి, ఆయన స్ఫూర్తిని గ్రామాల వరకు తీసుకుపోసి ప్రజలను సమీకరించి పోరాటాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి, బొగ్గు లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టైతో టెన్షన్.. డ్రా తో తీరిన అధ్యక్ష పీఠం



**ఉత్కంఠం గా సాగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు**

**ఓట్లలో సమానం డ్రాలో విజయం సాధించిన జ్ఞాన సుందర్**

**తుంగతుర్తి, మార్చి 26,(ప్రజా జ్యోతి):**

ఉత్కంఠ భరితంగా సాగిన బార్ అసోసియేషన్ ఎన్నికల చివరకు అనిత మలుపు తిరిగాయి.మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలు ఉత్కంఠంగా సాగింది. అధ్యక్ష పదవికి పోటీ చేసిన తాళ్లపల్లి సత్యనారాయణ, అన్నేపర్తి జ్ఞాన సుందర్ ఇద్దరు బరిలో నిలువగా 16 ఓట్ల గాను సమానంగా ఓట్లు రావడంతో ఫలితం క్లిష్టంగా మారింది. దీంతో డ్రా తీయగా అధ్యక్షుడిగా అన్నెపర్తి జ్ఞాన సుందర్ కు అధ్యక్ష పదవి వరించిందని ఎన్నికల అధికారి ఎస్కే.వజీర్ తెలిపారు. దీంతో జ్ఞాన సుందర్ నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జ్ఞాన సుందర్ మాట్లాడుతూ.... న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని, కోర్టు నూతన భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని, న్యాయవాదులకు కావాల్సిన హెల్త్ కార్డులు, నూతన కోర్టు భవనంలో రూ.1లక్ష తో లైబ్రరీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారిని పలువురు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నాలుగోసారి సత్తా చాటిన జ్ఞాన సుందర్

## బార్ అసోసియేషన్ అధ్యక్ష పీఠం మళ్లీ దక్కించుకున్న నేత

**తుంగతుర్తి, మార్చి 26,(ప్రజా జ్యోతి):**

బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జ్ఞాన సుందర్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకున్నారు. వరుసగా నాలుగవ సారి అధ్యక్ష పదవికి ఎన్నికై అరుదైన రికార్డు సృష్టించారు. గురువారం మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాదుల విశ్వాసాన్ని మరోసారి పొందుతూ ఆయన ఈ విజయాన్ని అందుకున్నారు. ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగక, ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో డ్రాలో జ్ఞాన సుందర్ ను అధ్యక్ష పదవి వరించింది. ఈ సందర్భంగా



జ్ఞాన సుందర్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, సంస్థ ప్రతిష్ట పెంపు కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. జ్ఞాన సుందర్ వరుస విజయాలతో బార్ అసోసియేషన్ లో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని పలువురు న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

# పోగొట్టుకున్న ఫోన్లు భాదితులకు అందజేశిన పోలీసులు

చింతపల్లి మార్చి 26(ప్రజాజ్యోతి)చింతపల్లి పోలీస్టేషన్ పరిధిలో ఫోన్లను పోగొట్టుకున్న 10 మందికి రికవరీ చేసి గురువారం పోలీస్టేషన్ లో ఎస్సై రామ్మూర్తి తిరిగి అప్పగించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సెల్ ఫోన్ పోగొట్టుకున్నవారు వెంటనే పోలీస్టేషన్ లో పిర్యాదు చేయడంతో పాటు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఐఆర్ పోర్టల్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.ఫోన్లను తిరిగి పొందినవారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.




# గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యం సర్పంచి: సుమిత రెడ్డి

చింతపల్లి మార్చి 26(ప్రజాజ్యోతి)గ్రామాలు బాగుంటే దేశం బాగున్నట్లే అనే నినాదంతో మల్లారెడ్డిపల్లి సర్పంచి నల్ల సుమిత





రఘుమరెడ్డి గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నారు.గురువారం నాడు గ్రామంలో ఆమె గ్రామసభ నిర్వహించి గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గ్రామంలోని నీటి ఎద్దడి,విధిదీపాలు, పారిశుధ్యంపై దృష్టి పెట్టారు. వేసవి కాలంలో సమీపిస్తుండంతో గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉంటే తనదృష్టికి తేవాలన్నారు.ఇందులోనే భాగంగా గ్రామానికి ఇంటర్నల్ సీసీ రోడ్లతో పాటు రైతులు పండించిన ధాన్యం నిలువ చేసుకునేందుకు గోదాము వచ్చినట్లు తెలిపారు.అనంతరం గ్రామంలోని ఉన్న ప్రాధమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు ఎన్.ఎస్.ఆర్ ఫౌండేషన్ ద్వారా పరీక్షకు అవసరమయ్యే ఎక్సమ్ ప్యాడ్స్,పెన్సిల్స్,కంబాక్స్ ,పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం సర్పంచి సుమిత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.గ్రామానికి సబ్సిడీలో వచ్చిన వ్యవసాయని అవసరమయ్యే మూడు రొటివేటర్లు రైతులకు అందించారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామప్రజాల నమ్మకాన్ని వమ్ము కాకుండా గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల రఘుమారెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు ధర్మబిక్షం గౌడ్‌కు సంఘం ఘన నివాళి

**భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (ప్రజాజ్యోతి):**

పట్టణంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ పార్లమెంటు సభ్యుడు బొమ్మోగోని ధర్మబిక్షం గౌడ్ 15వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.



ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ధర్మబిక్షం గౌడ్ ప్రజాసేవలో చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం వేముల సుమన్ ప్రజాసేవకుడు ధర్మబిక్షం గౌడ్ చిత్రపటాన్ని సంఘంకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తండ వెంకటేశం, కార్యదర్శి మక్తాల పోశయ్య, కోశాధికారి మక్తాల వెంకటేశం, మాజీ అధ్యక్షులు యాదయ్య గౌడ్, చెరుకు బిక్షపతి నర్సింహ, వేముల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండ జయమ్మకు 'శివంగి ఉమెన్ పవర్' పురస్కారం

**పెన్‌పహాడ్ మండలం మార్చి 26 (ప్రజా జ్యోతి):**

మహిళా శక్తికి, పట్టుదలకు నిదర్శనంగా మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామానికి చెందిన కొండ జయమ్మ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో 'పీపుల్ మీడియా పాయింట్' ఆధ్వర్యంలో నిర్వహించిన "మహిళకు వందనం" కార్యక్రమంలో ఆమెకు "శివంగి ఉమెన్ పవర్ ఆత్మీయ పురస్కారం-2026" ప్రదానం చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఆమె కనబరిచిన అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ తన ఎదుగుదలకు మహాదేవ్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఎండీ పర్వతం అశోక్ అందించిన ప్రోత్సాహం మరువలేనిదని కొనియాడారు. ఒక సామాన్య మహిళగా ఉన్న తనను గుర్తించి, సరైన మార్గదర్శకత్వం చేస్తూ ఈ స్థాయికి చేర్చిన అశోక్ కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహాదేవ్ ఇన్ఫ్రా ఎండీ పర్వతం అశోక్ స్పందిస్తూ జయమ్మ కనబరిచిన పట్టుదల ఇతర మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకమని అభినందించారు. ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని జయమ్మను ఘనంగా సత్కరించారు. రిటైర్డ్ సర్వేయర్ కొండా నర్సయ్య ధర్మపత్ని అయిన జయమ్మ ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# ఎస్ఎఫ్ఐ నాయకుడు కర్నె రవికుమార్ ముందస్తు అరెస్టు




నార్కట్ పల్లి, మార్చి 26 ( ప్రజా జ్యోతిఉ: డి వై ఎఫ్ ఐ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా ఎస్ఎఫ్ఐ నాయకుడు రవికుమార్ ను నార్కట్పల్లి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కర్న రవికుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల డిమాండ్ల కోసం పోరాడుతానని, ఈ అరెస్టు తో ఉద్యమాన్ని ఆపలేరని, నాయకులను హెచ్చరించారు.

# హుస్సేన్ నాయక్ తండ్రి సంస్మరణ సభలో పాల్గొన్న బిజెపి నాయకులు



**కోదాడ టౌన్, మార్చి26( ప్రజా జ్యోతి):**

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ కు పితృవియోగం పట్ల బిజెపి నాయకులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గురువారం మహబూబాబాద్‌లో నిర్వహించిన ఆయన తండ్రి సంస్మరణ సభకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు, రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కిష్టయ్య, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. హుస్సేన్ నాయక్ తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సీనియర్ నాయకులు ఓరుగంటి కిట్టు, కోదాడ మండల అధ్యక్షులు గాధరి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం


## ఉపాధ్యక్ష పదవికి మాత్రమే పోటీ

**కోదాడ టౌన్, మార్చి26(ప్రజా జ్యోతి):**

కోదాడ: పట్టణ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో మెజారిటీ పదవులు ఏకగ్రీవమయ్యాయి. ఈ నెల 30న జరగనున్న ఎన్నికలకు సంబంధించి గురువారం నామినేషన్ల పరిశీలన అనంతరం ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ



ఎన్నికల అధికారి మాధవరపు రామకృష్ణాలు వివరాలు వెల్లడించారు. అధ్యక్ష పదవితో పాటు దాదాపు అన్ని స్థానాలకు ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో అవన్నీ ఏకగ్రీవమైనట్లు ప్రకటించారు. అయితే, ఉపాధ్యక్ష పదవికి మాత్రం ఇద్దరు అభ్యర్థులు గట్ల నరసింహారావు, ఉయ్యాల నరసయ్యలు పోటీలో ఉన్నారని తెలిపారు. దీంతో కేవలం ఈ ఒక్క పదవికి మాత్రమే ఈనెల 30న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు




# 30న ఇందిరా పార్కు దీక్షను జయప్రదం చేయండి.. ఎమ్మార్పీఎస్ పిలుపు

**కోదాడ టౌన్, మార్చి26 ( ప్రజా జ్యోతి):**

మాదిగలకు ఇచ్చిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించనున్న నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు నారకట్ల ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో దీక్షా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ హామీలను



అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని విమర్శించారు. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళితుడికి 12 లక్షల రూపాయలు ఇచ్చే విధంగా ప్రభుత్వం విధివిధానాలు ఖరారు చేయాలన్నారు. 30వ తేదీన జరిగే దీక్షకు ఉమ్మడి జిల్లా నుంచి భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కలకొండ ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి పోలంపల్లి శ్రీనివాస్ మాదిగ, బొజ్జ భూపతి, నారకట్ల వెంకటరత్నం, ములుగురి ఏసోబు, మందుల సురేష్, బొజ్జ బాబు, గుత్తికొండ రాధాకృష్ణ, నారకట్ల పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు టీకాలను వినియోగించుకోవాలి

## -పశు వైద్యడాక్టర్ జి వి రమేష్

నార్కట్ పల్లి, మార్చి 26( ప్రజా జ్యోతి): పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, అధికారి డాక్టర్ జీవి రమేష్ అన్నారు. గురువారం నార్కెట్ పల్లి మండలంలోని దాసరి గూడెం గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసినఅనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది అని ఈ వైరస్ వలన పశువుల ఆరోగ్యం దెబ్బతిని పాల ఉత్పత్తి తగ్గి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్లూ. రవి నాయక్,సిబ్బంది ఎల్ ఎస్ ఏ ఎండీ. రియాజుద్దీన్ , ఓ ఎస్ రియాజ్, గోపాల మిత్రులు చిరుమర్తి . వెంకన్న,భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# బాలల చట్టాలపై అవగాహన

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

పెన్ పహాడ్ మండలం మార్చి 26(ప్రజా జ్యోతి): గ్రామంలో బాలల పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ వగ్గు రవి బాలల పరిరక్షణ విభాగం, సోషల్ వర్కర్ వి.శ్రీలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ మిషన్ వాత్సల్య పథకం,బాలల చట్టాలపై గ్రామ సర్పంచ్ ఒగ్గు రవి అధ్యక్షతన అవగాహన కల్పించి వివిధ శాఖలతో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపులు నివారణ, బాలల దత్తత విధానం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అనాధ బాలల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు బాలలపై వేధింపులు దాడులు, అక్రమ రవాణా నిర్మూలన, జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయులు ఎన్ రవి,గ్రామ ఉపసర్పంచ్ గుండెబోయిన జానయ్య,, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, పంచాయతీ కార్యదర్శి జి నాగరాజు,చైల్డ్ లైన్ కేస్ వర్కర్ డి కిరణ్, ప్రధానోపాధ్యాయులు సునీత, ఎయిడ్ఎన్జీవో మండల కమిటీ సోషల్ మొబిలైజర్ ఒగ్గు సోమన్న, ఏఎన్ఎం వీరమ్మ,సంఘ బంధం అధ్యక్షురాలు ఆర్. విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు



గుండెపునేని ఊర్మిళ,దాసరి విజయ,వార్డు సభ్యులు ఒగ్గు వెంకటమ్మ, సన్నాయిల సైదులు,ఒగ్గు విక్రమ్,వివో ఏలు చెనగాని మమత, వెన్నసరిత, యూత్ సభ్యులు నిమ్మల మల్లేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రంగినేని లక్ష్మీకాంత రావు,సిఆర్పి నాగు, అధికారులు,బాలల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ బండల రేటు పెరిగిందని టిఫిన్ రేట్లు పెంచిన హోటల్ యజమానులు



**కోదాడ టౌన్,మార్చి26 ( ప్రజా జ్యోతి):**

కోదాడ, గ్యాస్ సిలిండర్లపై ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా ధరలు వసూలు చేస్తున్నారని గుర్తించిన నేపథ్యంలో, టిఫిన్ సెంటర్ల, హోటల్ యజమానులు దీనిని ఆసరా చేసుకుని టిఫిన్ ధరలను పెంచడం జరిగింది. కృతిమ కొరతను సృష్టించిన గ్యాస్ ఏజెన్సీల వారు గ్యాస్ ను అక్రమంగా బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కిసాన్ మోర్చ మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డీటీ సతీష్ కు మెమొరాండం అందజేయడం జరిగింది. ప్రజలకు అవసరమైన గృహ వినియోగ గ్యాస్‌పై అధిక ధరలు వసూలు చేయడం వలన సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాలపై ఈ అదనపు భారం మరింత ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మెమొరాండం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులు వీరబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు సతీష్, జిల్లా నాయకులు జల్లా జనార్ధన్, రాష్ట్ర నాయకులు చిట్టయ్య, కృష్ణ ప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, భూమా శ్రీనివాస్, సాగర్ల సతీష్, కొండయ్య, సుధాకర్ రెడ్డి, శంకర్, పసి, బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

## 32 మంది లబ్ధిదారులకు చెక్కులు

## తహశీల్దార్ చేతుల మీదుగా చెక్కుల అందజేత

చింతలపాలెం, మార్చి 26 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు తహసిల్దార్ సోమపంగు సూరయ్య చెక్కులను అందజేశారు. నక్కగూడెం, పీక్లా నాయక్ తండా, గాంధీనగర్ తండా, కొత్తగూడెం, యర్రకుంట తండాలకు చెందిన లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఆర్థికంగా బలహీన వర్గాలకు ఎంతో తోడ్పాటును అందిస్తోందని తహశీల్దార్ సోమపంగు సూరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, సీనియర్ నాయకులు మోర్తాల సీతారెడ్డి, ఆర్ఐ ఆత్రేయ, సీనియర్ అసిస్టెంట్ రంగారావు, సర్పంచులు లకావత్ సైదులు, శ్రీను నాయక్, శారద, రాములు నాయక్, వెంకటేశ్వర్లు, దొండపాటి వెంకట రెడ్డి, చిత్తలూరి వీరబాబు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా రామయ్య పెళ్లి

## ముస్తాబవుతున్న కోదండరామ స్వామి ఆలయం





**కోదాడ టౌన్,మార్చి25 (ప్రజా జ్యోతి):**

శ్రీరామనవమి పురస్కరించుకుని కోదాడలోని కోదండరామ స్వామి దేవాలయ కళ్యాణ మండపం నూతన శోభను సంతరించుకుంటోంది. ఆలయ ధర్మకర్తలు నాగుబండి రంగా, రంగనాథ్‌లు స్వయంగా పర్యవేక్షిస్తూ ఏర్పాట్లను ముమ్మరం చేశారు. మండప ప్రాంగణాన్ని రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉన్న స్వామివారి కళ్యాణ మండపంలో ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వారు వెల్లడించారు.

# మహిళా సంఘం ఆఫీస్ నిర్మాణానికి శంకుస్థాపన

**పెన్ పహాడ్ మండలం మార్చి 26(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని చిన్నగారకుంట తండా గ్రామపంచాయతీలో మహిళా సంఘం ఆఫీసు మరియు సిసి రోడ్ల నిర్మాణాలకు గ్రామ



సర్పంచ్ ధరావత్ వసంత శ్రీను మరియు గ్రామ కార్యదర్శి ధరావత్ శ్రీను శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోత్ బిక్షం వార్డు సభ్యులు అశ్విని,నాగేష్, విజయ, సోమ్లా,సరళ,శోభ,రామోజీ నాయక్. మరియు స్కూల్ ఉపాధ్యాయులు శైలజ మరియు రామోజీ నాయక్ మరియు అంగన్వాడీ టీచర్లు కవిత శ్రీదేవి పొదుపు సంఘ బుక్ కీపర్ నీలా,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ నీలమ్మ ఆశ వర్కర్ లలిత మరియు గ్రామ పెద్దలు వాంకుడోత్ వెంగళరావు, వినోద్ కుమార్ ధరావత్ హుస్సేన్, కిషన్, చందర్,భీమా, నాగరాజు, గోజ్య భాగ్య, లక్ష్మ,వెంకన్న, దస్రు, బలరాం,తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**చిలుకూరు మార్చి 26 :( ప్రజా జ్యోతి )**

జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు ఎస్సై హనుమ నాయక్ ఆధ్వర్యంలో, మండల కేంద్రం లోని జెర్రి పోతుల గూడెం గ్రామం లో ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, షీ టీమ్స్ పైన పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, గురువారం ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా,ఎస్సై హనుమ నాయక్ మాట్లాడుతూ, సైబర్ నేరాలపై, రోడ్డు నియమ నిబంధనలపై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై పటిష్టంగా పనిచేస్తున్నమని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఏటీఎం కార్డ్ వివరాలు, ఓ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ



టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు,వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి.లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహనకల్పించారు,అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు,

ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ దుర్గ,మహిళా కానిస్టేబుల్ గౌతమి, కానిస్టేబుల్ సలీమ్, నగేష్,హోం గార్డ్ గాంధీ,సతీష్ పోలీస్ కళా బృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పొట్టిమర్రి వాగు నుండి నిలిచిపోయిన రాకపోకలు : సిపిఐ



**రాజాపేట, మార్చి 26 (ప్రజా జ్యోతి )**

రాజాపేటమండలంలోని కాల్వపల్లి పొట్టిమర్రి మధ్యన గల వాగు మీద తాత్కాలికంగా వేసిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే తెగిపోయినదని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెగిన రోడ్డును పరిశీలించారు. యాదగిరిగుట్టకు వచ్చిన భక్తులు కొమురవెల్లికి వెళ్లే ప్రధాన మార్గం తెగి ఆరు రోజులైనా మరమ్మతులు చేపట్టకపోవడం విచారకరమన్నారు. నీళ్లు వదిలేది తెలిసినప్పటికీ నాసిరకంగా పైపులు వేసి చేతులు దులుపుకోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వ విప్ నీళ్లు వదిలి మళ్లీ తెగిన రోడ్డును పరిశీలించడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నీళ్లు వదిలితే పైపులు కొట్టుకుపోతాయని కనీసం అవగాహన లేనివారు బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నారా అని ప్రశ్నించారు. కొమురవెల్లి, యాదగిరిగుట్ట దేవస్థానాలకు వెళ్లే ప్రజలకు, పరీక్ష సమయంలో స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెద్ద పైపులు వేసి రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంజ హేమలత,ఇంజ శ్రీకాంత్, నరసయ్య, కిష్టమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

# శోభాయాత్ర విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ

**రాజాపేట, మార్చి 26 (ప్రజా జ్యోతి**

)రాజాపేట మండల కేంద్రం లో ఏప్రిల్ 2 వ, తేదీన జరిగే వీర



హనుమాన్ విజయ యాత్ర శోభాయాత్ర విజయ వంతం కోరుతూ గురువారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు, హనుమాన్ భక్తులు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఉదయం 9 గంటలకు రాజాపేట వివేకానంద కూడలి నుండి ప్రారంభమై శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ముగుస్తుందని తెలిపారు. పలు గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.

### రాజాపేట సంత వేలం రూ. 1, 11, 500 లు

రాజాపేట, మార్చి 26, (ప్రజా జ్యోతి ) రాజాపేట మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే సంత వేలం రూ. 1,11,500 లు పలికినట్లు సెక్రెటరీ సాయిలు తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ చౌరస్తాలో నిర్వహించిన వేలంపాట సర్పంచి కోయ మధు అధ్యక్షతన జరిగింది. ఈ వేలంలో సిరిపంగా కుమార్ 1,11,500 రూపాయలు పాట పాడి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోయ మధు, ఎంపీవో ఆవుల కిషన్ గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గున్నారు.

# నందికొండలో వైద్య శిబిరం ఏర్పాటు

**పారిశుద్ధ్య కార్మికులు,సిబ్బందికి వైద్య పరీక్షలు**





**నాగార్జునసాగర్,మార్చి 26 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా గురువారం నాగార్జునసాగర్‌లోని నందికొండ మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.స్థానిక అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మానస స్వర్ణ సుమన్,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి అధ్యక్షత వహించారు.ఈ శిబిరంలో ముఖ్యంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు,కార్యాలయ సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించారు.శిబిరానికి వచ్చిన వారికి బీపీ,షుగర్ వంటి పరీక్షలతో పాటు ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలపై తనిఖీలు చేశారు.పరీక్షల అనంతరం అనారోగ్య లక్షణాలు ఉన్న వారికి,ఉచితంగా మందులను పంపిణీ చేశారు.నిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యే కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.అలాగే మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది రవి కుమార్,సాయి భరద్వాజ్,వార్డు అధికారులు,బాలాజీ మరియు ఇతర సిబ్బంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్,హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ,హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి,లింగయ్య,తిరుమల చారి పాల్గొన్నారు.

# కోట మల్లా రెడ్డి మాతృవియోగం: జిల్లా నాయకుల సానుభూతి

భూదాన్ పోచంపల్లి, మార్చి 26 (ప్రజాజ్యోతి):

మండలంలోని కనుముక్కుల గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కోట మల్లా రెడ్డి తల్లి కోట యాదమ్మ గురువారం ఉదయం కన్నుమూశారు. ఈ సంఘటనతో జిల్లా ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు ఎలిమినేటి సందీప్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కొమురెల్లి నర్సింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పగిళ్ళ రామిరెడ్డి, నోముల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ లో పేదల సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

## గ్రామ పంచాయతీలకు బడ్జెట్లో మొండి చెయ్యి

## ప్రజల మౌలిక సదుపాయాలు కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి

## నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

**పెన్ పహాడ్ మండలం మార్చి 26 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన బడ్జెట్ లో పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.పెన్ పహాడ్ మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ లో పేద ప్రజలకు మొండి చెయ్యి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూపించిందని నెమ్మాది విమర్శించారు.ఇప్పటికే లోటు బడ్జెట్ తో అప్పుల ఊబిలో కుంగిన ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు మాత్రం ఘనంగా ఉన్నాయన్నారు.కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు అరకొరగా మంజూరు చేసిన నిధులు పాత అప్పుల కింద కార్యదర్శులు డ్రా చేసుకుంటున్నారని నెమ్మాది అన్నారు.ఇప్పటికీ అనేక గ్రామాల్లో త్రాగు నీటి సమస్య ఉందని, ముఖ్యంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి ఏర్పాటుతుందని గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలన్నారు.ఎస్ ఆర్ ఎస్ పి రెండవ దశ ద్వారా చివరి ఆయకట్టు వరకు పంట నీరు వస్తుందనీ సాగు చేసుకున్న రైతులు గత ఏడాది మాదిరిగానే పశువుల మేతకు



ఎకరానికి రెండు వేల రూపాయలకు అమ్ముకుంటున్నారని దీంతో ఎకరానికి ముప్పది వేల రూపాయలు పేద రైతులు నష్ట పోతున్నారని నెమ్మాది ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలకు పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, మంచి నీటి సదుపాయాలు, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడటం,అంతర్గత రహదారుల నిర్మాణం కోసం సిపిఎం ఆధ్వర్యం లో సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వందలాది మందితో ముట్టడి చేస్తున్నామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నెమ్మాది కోరారు.ఈ సమావేశానికి గుర్రం గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా సీపీఎం మండల కార్యదర్శి గుంజా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటి సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, రణపంగ కృష్ణా, మడ్డి అంజిబాబు, నెమ్మాది లక్ష్మీ లు హాజరయ్యారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ బానోతు ఘమా మంద నాయక్



**మఠంపల్లి మార్చి 26 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలంలోని పాత దొనబండ తండా గ్రామంలో ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బానోతు ఘమా మందా నాయక్ స్థానిక పాలకవర్గంతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా మంజు నాయక్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హనుమా నాయక్, ఉప సర్పంచ్ భూక్య దూబ్లా నాయక్,వార్డు సభ్యులు భూక్యా కుమారి,భూక్యా వాలియా, భూక్య బుజ్జి,భూక్య సత్యవతి, భూక్యా లక్ష్మి, మాలోతు బాబు,దేవాలయం కమిటీ చైర్మన్ బానోతు చిన్నా నాయక్, వైస్ చైర్మన్ భుక్య గోదావరి,గ్రామ పెద్దలు మలోతు దుబ్లా,బానోతు లస్కర్ పాల్గొన్నారు.

# చందపల్లిలో స్వపరిపాలన దినోత్సవం

**ఆలేరు మార్చి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూరు మండలంలోని చందపల్లి ప్రాథమిక పాఠశాల లో సుపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్గా ఏనుగుల శ్రీనిధి, డీఈవోగా బోట్ల తానీషా, ప్రధానోపాధ్యాయులుగా గడ్డం సాహితి, ఎంఈఓ గా కల్లెం భాహష, తాసిల్దారుగా బోట్ల అక్షయ, ఎంపీడీవో గా పారుగంటి ఉదయ్, సర్పంచిగా చందు, వ్యవహరించి అలంరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పరువు



ఉపాధ్యాయులు నరేందర్ ఉపాధ్యాయులు విజయ విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసాపై రేవంత్ రెడ్డి కొత్త రకం మోసం:

**తెలుగు రైతు సంఘం నేత కొల్లు వెంకటేశ్వరరావు విమర్శ**

**రైతు భరోసాలో 'రేవంత్' దగా..**

**ఎకరాకు కాకుండా రైతుకు ఆరు వేలా?**

**రైతు భరోసాను మమ అనిపించే ప్రయత్నం..**

**కోదాడ రూరల్ మార్చి 26( ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని నిలువునా ముంచేందుకు సరికొత్త కుతంత్రాలకు తెరలేపిందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రైతు భరోసా' పథకం అమలు విషయంలో అనుసరిస్తున్న తీరు, రైతులకు చేస్తున్న భారీ మోసానికి నిదర్శనమని ఆయన ఆరోపిస్తూ. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు, క్షేత్రస్థాయిలో సాగు చేస్తున్న రైతులకు అన్యాయం చేసేలా ప్రభుత్వ అడుగులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.?ఎకరా ప్రాతిపదికన కాకుండా.. నామమాత్రపు సాయమేనా? ?గత ప్రభుత్వ హయాంలో 'రైతు బంధు' పథకం కింద సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం అందేదని కొల్లు వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. అప్పట్లో ఒకేసారి రైతులందరికీ లేదా విడతల వారీగా మొదట ఎకరం లోపు, తర్వాత రెండెకరాల లోపు రైతులకు పారదర్శకమైన పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. కానీ, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ప్రతి ఎకరాకు రూ. 6,000 ఇస్తామని ఎన్నికల ముందు ఆశ చూపి, తీరా అమలులోకి వచ్చేసరికి ఆ మొత్తాన్ని "ఒక్కో రైతుకు" మాత్రమే పరిమితం చేసే కుట్ర చేస్తోందని విమర్శించారు.



?"చెప్పేదొకటి.. చేసేదొకటిగా రేవంత్ సర్కార్ వ్యవహారం ఉంది. ఎకరానికి ఆరు వేల రూపాయలు అని కాకుండా, కేవలం ఒక రైతుకు ఆరు వేలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారు. ఇలా చేయడం వల్ల సాగు ఖర్చులు పెరిగి ఇబ్బందుల్లో ఉన్న రైతుకు తీరని అన్యాయం జరుగుతుంది" అని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ తీరును ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలిని తప్పుబడుతూ.. "పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ నన్నెవరూ చూడటం లేదని అనుకున్నట్లుగా ముఖ్యమంత్రి భావిస్తున్నారు. రైతులకు ఇస్తున్న అరకొర సాయాన్ని భారీ స్థాయిలో ప్రచారం చేసుకుంటూ, అందరికీ న్యాయం చేశామని దబాయించే ప్రయత్నం చేస్తున్నారు. ఇది పచ్చి మోసం కాక మరేమిటి?" అని ప్రశ్నించారు. రైతు భరోసా పథకాన్ని మమ అనిపించే దురుద్దేశంతోనే ఇలాంటి అడ్డదారులను ప్రభుత్వం వెతుకుతోందని ఆయన ఆరోపించారు.?రైతులను మోసం చేస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని కొల్లు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. రైతాంగం తిరగబడితే ఏ ప్రభుత్వమైనా కుప్పకూలాల్సిందేనని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మేల్కొనాలని సూచించారు.

# ఫైర్ సేఫ్టీ మీద స్టేషన్ ఫైర్ పై అవగాహన

## స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్

**ఆలేరు మార్చి 26 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ దావకాలలో సూపర్డెంట్ స్వప్న రాథోడ్ డాక్టర్లకు సిబ్బందికి ఫైరు సేఫ్టీ మీద స్టేషన్ ఫైర్ ఆఫీసర్ అబ్దుల్ అమిత్ అవగాహన కార్యక్రమం నిర్వహించి ఈ



సందర్భంగా మాట్లాడుతూ అగ్నిప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి ప్రమాద స్థలం నుండి ఎలా బయటకు రావాలి ఇతరులను ఎలా కాపాడాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది శ్రీనివాస్, నరేష్ మల్లేశం కరుణాకర్ పాల్గొన్నారు

# మిర్యాలగూడ బియ్యం వ్యాపారి నివాసంలో ఢిల్లీ హైకోర్టు బృందం విస్తృత తనిఖీలు

## ప్రముఖ బియ్యం బ్రాండ్లు డూప్లికెట్ చేస్తున్నట్లు ఆరోపణలు

**మిర్యాలగూడ, మార్చి 26,( ప్రజాజ్యోతి ):**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లో ప్రముఖ బియ్యం వ్యాపారి ఇంట్లో గురువారం ఢిల్లీలోని హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ బృందం విస్తృత తనిఖీలు కలకలం రేపాయి . స్దానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ బియ్యం వ్యాపారి చీదళ్ళ గోపి ఇంట్లో ,వ్యాపార కార్యాలయం తదితర ప్రాంతాలలో ఢిల్లీ హైకోర్టు అడ్వకేట్ ప్రతినిధులు గురువారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. పలు రాష్ట్రాలకు చెందిన పలురకాల ప్రముఖ బియ్యం బస్తాల బ్రాండ్లను పోలిన నకిలీవి ముద్రించి వ్యాపారం సాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే బస్తాల ముద్రణలకు ఎలాంటి అనుమతులు లేకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఆయనపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి . దీంతో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ కు చెందిన పలువురు బియ్యం బ్రాండెడ్ వ్యాపారులు ఢిల్లీ హైకోర్టులో వ్యాపారి గోపి పై ఫిర్యాదులు చేసినట్లు సమాచారం . ఫిర్యాదు స్వీకరించిన హైకోర్టు నిజాలను నీకు తేల్చేందుకు ప్రత్యేక అడ్వకేట్ కమిషనర్ బృందాన్ని నియమించి తనిఖీలకు ఆదేశించి నట్లు సమాచారం . దీంతో ఢిల్లీ హైకోర్టు నుంచి వచ్చిన బృందం ప్రతినిధులు సెర్చ్ వారెంట్ తో మిర్యాలగూడ డిఎస్పీ, ఒకటో పట్టణ సీఐ నాగభూషణ్ రావు ను కలిసి విషయం తెలిపి పోలీసుల ఎస్కార్ట్ కోరడం తో ఎస్ ఐ శ్రీను నాయక్ సహా పోలీసుల సహాయంతో తనిఖీలు చేపట్టారు. గోపికి చెందిన పట్టణంలోని షాబునగర్ లోని గోపి కార్యాలయం తో పాటు, రెడ్డి కాలనీలోఆయన నివాసం ఇతర వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేశారు. తనిఖీలను ఆధారాలను వీడియో రికార్డ్ చేశారు. తనిఖీల లో భాగంగా ఎఫ్ సి ఐ సమీపంలో బ్రాండెడ్ బస్తాలను ముద్రిస్తున్న పరిశ్రమలో విస్తృతంగా తనిఖీలు చేసి పలు బ్రాండ్లకు సంబంధించిన బస్తాలను వారు స్వాధీనం చేసుకున్నారు.అంతేకాకుండా ఏపీ లోని పిడుగురాళ్లలోని మరో బస్తాలను ముద్రించే కేంద్రంలో ప్రధానంగా మిర్యాలగూడకు చెందిన ప్రముఖ బ్రాండ్ల బస్తాలను ముద్రిస్తున్నట్టు వారు








గుర్తించినట్లు సమాచారం . ఢిల్లీలోని హై ఆడ్వకేట్ కమిషనర్ బృందం బియ్యం వ్యాపారిపై తనిఖీల చేయడం పట్టణంలో బియ్యం వ్యాపారుల తోపాటుచర్చనీయాంశంగా మారింది.

**మరి ఈ అక్రమ వ్యవహారం మాట ఏమిటి...? :-**

ఇదిలా ఉంటే మరికొన్ని బియ్యం వ్యాపార సంస్థలు ప్రముఖ బ్రాండ్ల పేరిట బియ్యాన్ని తెలంగాణతో పాటు కర్ణాటక మహారాష్ట్ర తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో పెద్ద ఎత్తున విక్రయాలు జరుపుతున్నప్పటికీ వారిలో కొందరు అసలు ప్రభుత్వ లైసెన్సు పొందకుండానే వ్యాపారం చేస్తున్నట్లుగా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పలు మార్గాలలో విక్రయాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. 25 కేజీల బియ్యం బస్తా అమ్మకం చేపడితే 5 శాతం ప్రభుత్వాలకు పను రూపంలో చెల్లించాల్సి ఉండగా, తమకు జిఎస్టి బారం తగ్గుతుందనే ఆశతో 26 కేజీలు, 30 కేజీల పేరుతో బియ్యాన్ని విక్రయిస్తూ, కేవలం 25 కేజీల బియ్యానికి జీఎస్టీ చెల్లిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లుగా పెద్ద ఎత్తున ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఈ అక్రమ వ్యవహారంపై దృష్టి సారించాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# సిసి రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**పాలకవీడు, మార్చి 26(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం చెరువు తండా గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 15 లక్షల రూపాయలతో సిసి రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు గురువారం రోజున శంకుస్థాపన చేశారు, ఇట్టి శంకుస్థాపన కార్యక్రమంలోసర్పంచ్ బానోత్ లక్ష్మీ సైదా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్. సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్,, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూ వివాదంలో ఇరువర్గాల మధ్య దారుణ దాడి





నాంపల్లి,మార్చి,26(ప్రజాజ్యోతి): మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన భూ వివాదంలో ఇరు వర్గాల మధ్య రాళ్లతో దారుణంగా దాడి జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పంగ చిన ముత్తయ్య ట్రాక్టర్ తో పొలం దున్నుతుండగా అదే గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మంటిపల్లి మణిమాల భర్త శ్రీశైలం దంపతులు ముత్తయ్య పై రాళ్లతో దాడి చేశారు. అనంతరం ముత్తయ్య ట్రాక్టర్ ఆపి రాళ్ళతో సర్పంచ్ దంపతులపై దాడి చేయడం జరిగింది. ఈ ఘటనలో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇరు వర్గాల కుటుంబీకులు నాంపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించిన అనంతరం స్థానిక ఎస్సై కే లింగారెడ్డి ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల శ్రీరామ లింగేశ్వర సహిత త్రిశక్తి అయ్యప్ప, ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో గురువారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణంను లోక కళ్యాణార్థం కనుల పండువగా నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనంతుల గణేష్ రామలింగయ్య, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల సందీప్ కుమార్,అనంతుల దుర్గాప్రసాద్,అనంతుల శ్రీనివాస్, అనంతుల యుగేందర్, అర్చకులు దుర్గాప్రసాద్ శర్మ, జునూతల శ్రీనాథ్ శర్మ, సిబ్బంది వెంకటేశ్వర్లు,భక్తులు పాల్గొన్నారు.



# చలో ఢిల్లీకి కరపత్రాల ఆవిష్కరణ

**- బీసీ రక్షణ చట్టం కోసం పోరాటం అవసరం: మోదీరాందేవ్**



**చౌటుప్పల్, మార్చి 26 ( ప్రజా జ్యోతి ) :**

ఓబీసీ సమస్యల పరిష్కారం కోసం మార్చి 30, 31 తేదీల్లో జరగనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు చౌటుప్పల్ బస్టాండ్ వద్ద సాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణన్న, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్, జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 50% రిజర్వేషన్లు, కుల గణన, బీసీ రక్షణ చట్టం, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు వంటి డిమాండ్ల కోసం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు హామీలు ఇచ్చినా అమలు చేయలేదని, బడ్జెట్‌లో అన్యాయం జరిగిందని విమర్శించారు. బీసీలకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్, ఎల్ల మహాలింగం, చిలకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ ధర్మాభిక్షం ఆశయాలను సాధిస్తాం

**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 26, (ప్రజాజ్యోతి) : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు, దివంగత ఎంపీ కామ్రేడ్ ధర్మ భిక్షం ఆశయాలను సాధిద్దాం అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ధర్మ భిక్షం 15వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పందుల యాదగిరి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ విముక్తి కోసం సిపిఐ నాయకునిగా ధర్మభిక్షం అనేక పోరాటాలు నడిపించాడని తెలిపారు. స్వాతంత్రానంతరం, పేదల కోసం, కల్లుగీత కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి గీతా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడారని తెలిపారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు బచ్చనగోని గాలయ్య యాదవ్, చదివే అంజయ్య, పల్లె మల్లారెడ్డి, గీత కార్మిక సంఘం నాయకులు, గౌడ సంఘం నాయకులు వీర మల్ల యాదయ్య, పాలకుర్ల యాదయ్య, మోగుదాల సత్తయ్య, నీళ్ల గాలయ్య, బద్దం యాదయ్య, వీరమల్ల జంగయ్య, పట్నం బాలకృష్ణ, పాలకూర్ల సతీష్, పెద్దగోని విష్ణు, గంగాపురం సాయి, పల్లె రాములు తదితరులు పాల్గొన్నారు.



# చివరి దశలో ఉన్న క్యాన్సర్ పేషెంట్ జీవితాన్ని నిలిపిన యశోద వైద్యులు

## అత్యాధునిక పిఐఇ ఎం విధానంతో అరుదైన వైద్యం

**మిర్యాలగూడ,మార్చి 26, ( ప్రజాజ్యోతి ) :**

బ్లడ్ క్యాన్సర్ తో చివరి దశలో ఉన్న యువకుడి ప్రాణాన్ని అత్యాధునిక వైద్య సేవలు అందించి తిరిగి కొత్త జీవితాన్ని ప్రసాదించారు మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్య బృందం. అత్యాధునిక పిఐఇఎం విధానంతో అరుదైన క్యాన్సర్ వ్యాధి బాధితుడికి ఉపశమనం కలిగింది.వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మిర్యాలగూడ పట్టణంలో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్,హిమాటో అంకాలజిస్ట్ డాక్టర్ జి. వంశీ కృష్ణ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన 20 ఏళ్ల యువకుడు జ్వరం, దంతాల నుంచి రక్తస్రావం, తల నిర్బంధం శరీరంపై రక్తస్రావ మచ్చలతో యశోద హాస్పిటల్ లో చేరాడని, పరీక్షల్లో తీవ్ర ప్లేట్ లెట్ లోపం రక్త సంబంధిత అసమానతలు గుర్తించబడ్డాయన్నారు. పరీక్షలు నిర్వహించగా రోగికి అక్యూట్ ప్రోమై లోసిటిక్ లుకేమియా (ఎపిఎంఎల్) నిర్ధారణ అయిందని, రోగికి ఏటీఆర్ఏ ఆర్సెనిక్ అధారిత ఇండక్షన్ కేమో థెరపీఅందించడంతోపాటు పిఆర్బిసి ప్లేట్ లెట్ ట్రాన్ఫ్యూషన్లు , క్రయోప్రెసిపిటెట్, యాంటీ బయోటిక్స్ యాంటీ ఫంగల్స్ నిరంతర వైద్య పర్యవేక్షణ అందిన జరిగిందన్నారు. నేత్ర న్యూరో ఈఎన్టీ నిపుణుల సూచనలతో బహుశా కల వైద్య బృందం సమన్వయంతో చికిత్స అందించామన్నారు. తదుపరి దశలో రోగికి కన్సలిడేషన్ కేమో థెరపీ నిర్వహించామన్నారు. చికిత్స నిర్వహిస్తున్న సమయంలో రోగిని నిరంతరం ల్యాబ్ పరీక్షలు అవసరమైన స్కానింగ్ ద్వారా పరివేక్షించడం జరిగిందన్నారు. ఏటీఆర్ఏ ఆర్సెనిక్ ట్రయాక్సైడ్ ఆధారిత కెమో తెరపితో పాటు రక్తమార్పిడి ఇన్ఫెక్షన్ నియంత్రణ ఎలక్ట్రోలైట్ పర్యవేక్షణ లక్షణాల ఆధారిత చికిత్సలు అందించడం జరిగిందన్నారు. తద్వారా క్రమంగా రక్తం యొక్క శాతం మెరుగుపడి రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరపడిందన్నారు. ఆ క్యూట్ ప్రోమో లోసిటిక్ లుకేమియా అత్యవసర వైద్య పరిస్థితి దీనిని సకాలంలో గుర్తించి ఏటీఆర్ఏ ఆర్సెనిక్ ఆధారిత చికిత్స ప్రారంభించడం అత్యంత కీలకమన్నారు ఈ కేసును సమయానికి తీసుకున్న వైద్య సేవలు నిరంతర పర్యవేక్షణ బహు శాఖల వైద్య సమన్వయం వల్ల రోగి ఆరోగ్యం గణనీయంగా మెరుగుపడిందన్నారు. చికిత్స కు రోగి మంచిగా స్పందించాలని రక్తకౌంట్లు స్థిరపడగా రక్తస్రావ లక్షణాలు పూర్తిగా తగ్గాయి అన్నారు చికిత్స సమయంలో ఎలాంటి తీవ్రమైన సంక్లిష్టతలు తలెత్తలేదన్నారు. నిర్ణీత చికిత్స దశలు పూర్తయ్యాక రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేసి క్రమం తప్పకుండా రోగి యొక్క ఆరోగ్య




పరిస్థితిని తెలుసుకుంటున్నామని ప్రస్తుతం రోగి సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవనంగడుపుతున్నాడని పేర్కొన్నారు. ఈ కేసు ద్వారా యశోద హాస్పిటల్ క్లిష్టమైన రక్త క్యాన్సర్ కేసులనుసమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యాన్ని మరోసారి రుజువయిందన్నారు. అత్యాధునిక చికిత్సలు అనుభవజ్ఞులైన వైద్యులు 24 గంటల ఐసీయూ సదుపాయలతో యశోద హాస్పిటల్స్ క్యాన్సర్ చికిత్స విభాగంలో అత్యున్నతమైన ప్రమాణాలతో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మలక్పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కే. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, పిఆర్వో ఏ. వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి ఈఎన్సి డిప్యూటీ పద్మజ కి వినతి పత్రం...

**3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి, అశోక్ చంద్ర**

**లెప్రసి కాలనీ వద్ద మూసీవేసిన రోడ్డు క్రాసింగ్ ను రీ ఓపెన్ చేయాలి**

**కేశరాజు పల్లి బైపాస్ వద్ద నుండి పాత పల్లె కు వెళ్ళే రోడ్డు క్రాసింగ్ వద్ద వైట్ స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేయాలి**

**నల్లగొండ మార్చి 26 (ప్రజా జ్యోతి )**

అద్దంకి బైపాస్ రోడ్డు లెప్రసి కాలనీ వద్ద మూసీవేసిన రోడ్డు క్రాసింగ్ ను రీ ఓపెన్ చేయాలని, పాతపల్లె రోడ్డు క్రాసింగ్ వద్ద వైట్ స్పీడ్ బ్రేకర్ వేయాలని 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి, అశోక్ చంద్ర లు ఆర్ అండ్ బి ఈఎన్సి డిప్యూటీ పద్మజ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరి, అశోక్ చంద్ర లు మాట్లాడుతూ.. నల్లగొండ మున్సిపాలిటీ 3 వ డివిజన్ పరిధిలోని ఎన్ హెచ్ 2 అద్దంకి బైపాస్ రోడ్డు. పానగల్ బైపాస్ నుండి మిర్యాలగూడ వైపున కు వెళ్ళే బైపాస్ రోడ్డు కు ఎడమ వైపున లెప్రసి కాలనీ, రిక్షా పుల్లర్ కాలనీ ఉన్నాయి. ఈ కాలనీ ల్లో 300 కుటుంబాలు నివసిస్తున్నారు. లెప్రసి కాలనీ, రిక్షా పుల్లర్ కాలనీ ల్లోకి వెళ్ళేందుకు వీలుగా కాలనీల వద్ద రోడ్డు క్రాసింగ్ గతం లో ఇచ్చారు. కానీ అప్పుడు క్రాసింగ్ సిగ్నల్ ఏర్పాటు చేయలేదు. గత రెండు సంవత్సరాల క్రితం ఆ క్రాసింగ్ ను మూసివేశారు. అప్పటి నుండి కాలనీ వాసులు నల్లగొండ కు వెళ్ళాలంటే 2 కిలోమీటర్ల మేర రాంగ్ రూట్లో ప్రయాణించవలసి వస్తుంది. రాంగ్ రూట్లో ప్రయాణించడం తో గతంలో అనేక సార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి కాలనీ వాసులు గాయపడ్డారు. దీంతో పాటు లెప్రసి కాలనీ ప్రజలు అంగ వైకల్యం ఉన్నవారు కావడం తో రాంగ్ రూట్లో ప్రయాణించడం కష్టం గా మారింది. గతం లో ఏర్పాటు చేసిన క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి, వైట్ స్పీడ్ బ్రేకర్లు వేసి.మూసివేసిన రోడ్డు క్రాసింగ్ ను రీ ఓపెన్ చేయాలని కోరారు. దీంతో పాటు కేశరాజు పల్లి బైపాస్ వద్ద నుండి పాత పల్లె, శేషమ్మ గూడెం, తనేధార్ పల్లి వెళ్ళే రోడ్డు క్రాసింగ్ వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు క్రాసింగ్ వద్ద వైట్ స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేసి పాత పల్లె, శేషమ్మ గూడెం, తనేధార్ పల్లి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.



# సూర్యాపేటలో సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి):వెయ్యి






సంవత్సరాల చరిత్ర కలిగిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగంను సూర్యాపేట పట్టణ భక్తులు దర్శించుకున్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని రవి మహల్ లో సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోమనాథ్ మూల విరాట్ జ్యోతిర్లింగాన్ని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.సోమనాథ్ జ్యోతిర్లింగ దర్శనాన్ని సూర్యాపేట పట్టణ ప్రజలకు బ్రహ్మర్షి రిషి దేవవ్రత్ జి, సూర్యాపేట ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారు కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు వంగవీటి రమేష్, బుద్ధ బిక్షపతి,సందీప్,బాణాల శ్రీనివాస్, రాధాకృష్ణ, నరేందర్ భరద్వాజ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీరామనవమి ఏర్పాట్లు

### సాగర్ తీరాన సీతారాముల కళ్యాణ వైభవం

### కోదండ రామస్వామి దేవాలయంలో వేడుకలకు సర్వం సిద్ధం

**నాగార్జునసాగర్,మార్చి 26 ప్రజా జ్యోతి**

శ్రీరామ నవమి వేళ సాగర్ పట్టణంలోని ప్రధాన కోదండ రామాలయం లో నేడు జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద శాస్త్రి స్వామివారికి విశేష అలంకరణలు లోక రక్షకుడైన శ్రీరామ చంద్రుని పుట్టినరోజు మరియు కళ్యాణ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు.నేడు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అర్చనలతో వేడుకలు ప్రారంభం కానున్నాయి.సీతారాముల ఉత్సవ విగ్రహాలను ముత్యాల పల్లకిలో ఊరేగించి, ప్రత్యేకంగా కళ్యాణ మండపంలో వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణని జరిపించనున్నారు.స్వామి వారి కళ్యాణం కోసం భక్తులు సమర్పించిన ముత్యాల తలంబ్రాలను ప్రత్యేకంగా సిద్ధం చేశారు. భక్తుల సౌకర్యార్థం నీడ కోసం పందిళ్లు ఏర్పాటు చేశారు.ప్రతి భక్తుడికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందేలా ప్రణాళిక రూపొందించరు ఈ పవిత్రమైన వేడుకలో భక్తులు సకుటుంబ సమేతంగా పాల్గొని తరించాలని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



# పేదల కోసం పోరాడిన మహానేత ధర్మభిక్షం :పల్లె శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్, మార్చి 26 ( ప్రజా జ్యోతి):**

పేద ప్రజల పక్షపాతి, మాజీ పార్లమెంట్ సభ్యుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ధర్మభిక్షం 15వ వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని తంగేడుపల్లి రహదారిలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు సార్లు ఎంపీగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారంలో ధర్మభిక్షం కీలక పాత్ర పోషించారని తెలిపారు. “దున్నేవాడికే భూమి.. గీసేవాడికే చెట్టు” అనే నినాదంతో అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ముఖ్యంగా రాచకొండ గుట్టల ప్రాంతంలో ఏర్పాటు చేయాలనుకున్న ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌ను అడ్డుకుని, దానిని రద్దు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, గీత పనివాళ్ల సంఘం నాయకులు బిక్షపతి, వెంకటేష్, రాములు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మానవజన్మ అద్భుతమైంది

### తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలి




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి):మానవజన్మ అద్భుతమైందని విద్యార్థులు జీవితాన్ని వృధా చేసుకోవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే జీవితానికి సార్ధకత చేకూరుతుందని అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్ కరస్పాండెంట్ చీకూరి సాయికృష్ణ రేవతి ఆధ్వర్యంలో రేపటి పౌరుల నిర్మాణం అనే అంశంపై భారతదేశ ప్రఖ్యాత వక్త, వ్యాపార అభివృద్ధికి వ్యూహకర్త వేణు కళ్యాణ్ చే ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు.జీవితం ఎంతో గొప్పదని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండి లక్ష్యసాధన పై దృష్టి సారించాలని అన్నారు.పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలి, తల్లిదండ్రులకు మార్గ నిర్దేశం, ఉపాధ్యాయులను శక్తివంతం చేసేలా వేణు కళ్యాణ్ చే వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి యాదవ్,ఈద ప్రవీణ్,బైరు శైలేందర్ గౌడ్,ఎస్ఎల్ఎస్ స్కాలర్స్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి

### 10 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ను...

### డిగ్రీ, పీజీ, బిఈడి, ఫార్మసీ కాలేజీల బంద్..


### పి.డి.ఎస్.యూ

నల్లగొండ మార్చి 26 (ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్రశీలో పెండింగ్లో ఉన్న 10వేల కోట్ల స్కాలర్ షిప్పులు, ఫీజు రియంబర్స్ మెంటు నిధులను వెంటనే విడుదల చేయకపోతే ముఖ్యమంత్రిని రోడ్లపై తిరగనివ్వమని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యూ) జిల్లా అధ్యక్షులు పోలె పవన్ అన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, ప్రొఫెషనల్ కాలేజీల బందుకు పిలుపునిచ్చింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో బంద్ ను నిర్వహించి ఎన్. జీ కాలేజ్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలె పవన్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచిపోయిందని, అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని , పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేస్తామని ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం రెగ్యులర్గా నిధులను విడుదల చేస్తామని నమ్మ బలికిందని . కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఆయన దగ్గర నుండి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయడానికి మనసు రావడం లేదని అన్నారు . దాదాపు 10వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిందని తెలిపారు. ఈ నిధుల విడుదలకు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, విద్యాసంస్థల యాజమాన్యాలు దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ కోసం పి డి ఎస్ ఈ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జిల్లాల్లో కలెక్టరేట్లను, మంత్రుల ఇండ్లను, హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్ను ముట్టడించిందని, పలు దపాలు ఛలో అసెంబ్లీ నిర్వహించి కేసులను సైతం ఎదుర్కొన్నదని, 2026 జూలై మొదటి వారంలో 72 గంటల పాటు బందు నిర్వహించిందని, ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించి నిర్బంధాన్ని ఎదుర్కొన్నదని . ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వానికి చలనం రావడం లేదని ఏద్దేవా చేశారు, ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తూ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే రేవంత్ రెడ్డి ని ఎక్కడికక్కడ రోడ్ల మీదకి రాకుండా అడ్డుకుంటామని పి.డి.ఎస్.యూ.గా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, కాబట్టి ప్రభుత్వం వెంటనే బడ్జెట్లో విద్యారంగానికి, స్కాలర్షిప్లకు అధిక నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్కు ఇవ్వాల్సిన 218 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు గుండబోయిన హరీష్, కె. రాము, బి. నగేష్, యం.క్రాంతి, రాకేష్, అశోక్, పాల్గొన్నారు.



# మార్చి 31న.. వాయిల్లపల్లి అంగడి వేలంపాట



సంస్థాన్ నారాయణపురం,

మార్చి 26, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల పల్లి గ్రామంలో మార్చి 31న అంగడి వేలంపాట నిర్వహించనున్నట్లు గ్రామ కార్యదర్శి జి. సువర్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శనివారం జరిగే ఈ సంతలో పశువులు, మేకలు, గొర్రెలు, కూరగాయలు, కొనుగోలు అమ్మకాలు, చిరు దుకాణాలు నిర్వహణ వంటివి జరుగుతాయి అన్నారు. సంత వేళలో పాల్గొనే వ్యక్తులు పదివేల రూపాయల డిపాజిట్ ను గ్రామపంచాయతీ లో చెల్లించాలని తెలిపారు. మార్చి 31న జరిగే వేలంపాట మండల పంచాయతీ అధికారి నరసింహారావు, గ్రామ సర్పంచ్ ఐతరాజు సరళ చంద్రయ్య, పాలకవర్గ సభ్యుల సమక్షంలో జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి సువర్ణ వివరించారు.

# గుండెపోటుతో యువకుడు హఠాన్మరణం

నాంపల్లి, మార్చి,26(ప్రజా జ్యోతి):మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన ఆకారం రామచంద్రం ఏకైక కుమారుడు శ్రీకాంత్(24) అనే యువకుడు గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. గుండెపోటుతో హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన యువకుని పార్థివదేహాన్ని అతని స్వగ్రామమైన పసునూరు గ్రామానికి గురువారం సాయంత్రం తీసుకువచ్చి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.ఆకారం రామచంద్రం కు ముగ్గురు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉండగా కుమారుడు మృతి చెందడంతో కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయింది.

# డిమాండ్లు నెరవేర్చాలంటూ విద్యుత్ కార్మికుల నిరసన

చౌటుప్పల్, మర్చి 26 ( ప్రజా జ్యోతి )

తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (౧ఖాజుజీూజ) పిలుపు మేరకు గురువారం చౌటుప్పల్ డివిజన్ కార్యాలయం ఎదుట కార్మికులు భారీ ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి, విద్యుత్ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ చైర్మన్ విజయ్, కన్వీనర్ పవన్ కుమార్ లు మాట్లాడుతూ.... విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తున్న ఆర్టిసన్లు, సొసైటీ కార్మికులు, బిల్ కలెక్టర్లు, ఎస్పీఎం సిబ్బంది సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా గుర్తింపు, వేతన సవరణలు లేకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. సమస్యలు వెంటనే పరిష్కరించని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల పోరాటానికి పలు సంఘాలు మద్దతు ప్రకటించాయి. 1104 యూనియన్ నేత షకీల్, ౧=ఎఖూ డివిజన్ అధ్యక్షుడు వంగూరి వెంకన్న, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా పల్లి వెంకటేశ్వర్లు ధర్నాలో పాల్గొని అండగా ఉంటామని తెలిపారు. పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# పోలీస్సిబ్బందికిఆర్థికబాసటగా పోలీస్సెంట్రల్ క్యాంటీన్ స్టోర్



## సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

కోదాడ టౌన్, మార్చి26 (ప్రజా జ్యోతి):

జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న కాప్స్ మార్ట్ సబ్సిడరీ పోలీస్ క్యాంటీన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన పప్పు దినుసుల, ఎలక్ట్రానిక్ వస్తువుల విభాగాన్ని ఈరోజు ఎస్పీ నర్సింహ ఐపీఎస్ గారు ప్రారంభించి మాట్లాడారు. పోలీస్ సబ్సిడరీ సెంట్రల్ క్యాంటీన్ పోలీస్ సిబ్బంది యొక్క ఆర్థిక అవసరాలకు బాసటగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.. సిబ్బంది సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సెంట్రల్ క్యాంటీన్ సిబ్బంది సద్వినియోగం చేసుకుంటున్నారని దీని ద్వారా పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రతినెల సుమారుగా 5000 రూపాయల వరకు ఆదా అవుతుందని తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని సిబ్బంది అవసరాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు... ఈ సబ్సిడరీ సెంట్రల్ పోలీస్ కాంటీన్ నందు వస్తువులు బయట వ్యాపార సముదాయాలతో పోలిస్తే చాలా తక్కువ రేట్లకు సిబ్బందికి అందిస్తున్నామని అన్నారు. పోలీస్ సిబ్బంది ఈ సబ్సిడరీ క్యాంటీన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,.. ఈ క్యాంటీన్ ద్వారా మరిన్ని వస్తువులను సౌకర్యాలను సిబ్బందికి అందించడానికి కృషి చేయాలని క్యాంటీన్ నిర్వహణ అధికారులకు సూచించారు...ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, ఏఆర్ డిఎస్పి నరసింహ చారి, ఆ రైలు ప్రవీణ్, జానయ్య, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయిరాం, స్పెషల్ పార్టీ ఆర్ఎస్సై అశోక్, కాంటీన్ నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ వేడుకలు ప్రారంభం



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(ప్రజాజ్యోతి):శ్రీరామనవమి వేడుకలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని అలంకార్ సెంటర్ లో శ్రీసీతారామ వసంత కళ్యాణ మహో త్సవ కమిటి ఆధ్వర్యంలో శ్రీసీతారామ వసంత కళ్యాణ మహోత్సవం, 49వ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించే వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను గీతా మందిరం నుండి అలంకార్ సెంటర్లోని కళ్యాణ మండపం వరకు భక్తులు సీతారామ నామ స్మరణతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పోతుగంటి మనోహర్, మమత దంపతులచే సీతారామ కళ్యాణ వేడుకల ప్రారంభం సందర్భంగా కలశ స్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుకలకు మహిళలు పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారామ కళ్యాణ ఎదుర్కోలు మహోత్సవాన్ని నిర్వహించారు.నేడు అలంకార్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు నిర్వాహక కమిటి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు మీలా మహదేవ్, ప్రధాన కార్యదర్శి తోట శ్యామ్ ప్రసాద్ ఉపాధ్యక్షులు కాసం జగన్, గుడిపాటి సురేష్, సంయుక్త కార్యదర్శులు పోతుగంటి మనోహర్,బుర్ల మధు, వందనపు రజినీకాంత్, జూలకంటి ఉదయ్, నడిపల్లి ప్రవీణ్, మహంకాళి రమేష్, గుడిపాటి రమేష్, యామా లక్ష్మీనారాయణ,వీరవెల్లి విజయ శంకర్, గుండా శంకర్, పాలవరపు రంగనాథ్, తోట శ్రీనివాస్, మురారిశెట్టి శ్రీధర్, గరినే ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# కాసాని వీరయ్య మృతి బాధాకరం



## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి

## మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్

మునగాల మార్చి 26 ప్రజా జ్యోతి

మునగాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసాని వీరయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లో ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.మృతిదేహం స్వగ్రామం మునగాలకు చేరుకున్న సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లపాటి శ్రీనివాస్ వీరయ్య పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి, పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, అదేవిధంగా మృతుడు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసర్ల వెంకట్, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదారావు,వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కొండా రామంజి, గండు అంజయ్య,శెట్టి గిరి,పిట్టల శ్రీనివాస్,అక్కినపల్లి రవి,గుండు నాగేశ్వరరావు,కాసర్ల మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్ అందజేత.

నాగారం మార్చి 26 ప్రజా జ్యోతి.

నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామానికి చెందిన ఓర్సు పెద్ద వెంకన్నకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజల పాలిట వరం లాంటిదని ఉన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ చీరిక నరేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు కొనిరెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చదువుపై శ్రద్ధే విజయానికి మార్గం -- సీఐ రామకృష్ణారెడ్డి



మునగాల, మార్చి 22 (ప్రజా జ్యోతి):

ప్రతి విద్యార్థి బాల్యంలోనే చదువుపై శ్రద్ధ పెట్టి కష్టపడి చదివితేనే భవిష్యత్తులో సుఖసంతోషాలతో జీవించగలరని సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మునగాల స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన బాలల చట్టాల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాలల హక్కుల రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ చట్టాల ద్వారా బాల్య వివాహాల నివారణ, అనాథ బాలల గుర్తింపు మరియు పునరావాసం, బాలలపై లైంగిక వేధింపుల నిరోధం, మత్తుపదార్థాల నుంచి రక్షణ వంటి అంశాలు సాధ్యమవుతాయని వివరించారు. ఇందుకోసం ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరమని సూచించారు. అదేవిధంగా నేటి విద్యార్థులు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారని, ఇది వారి భవిష్యత్తును ప్రభావితం చేస్తోందని హెచ్చరించారు. కాబట్టి విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, కష్టపడి చదివి ఉన్నత ర్యాంకులు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాలల హక్కుల సంరక్షణ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు ధర్మబిక్షం కు ఘన నివాళులు

మిర్యాలగూడ, మార్చి 26,( ప్రజాజ్యోతి ):

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో గురువారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,మాజీ పార్లమెంటు సభ్యుడు గీత కార్మికుల ఆరాధ్య దైవం కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం15వ వర్ధంతిని గ్రామంలోని తాటిచెట్ల వనములోజరుపుకోవడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మా బిక్షం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కీలక భూమిక పోషించి నటువంటి వ్యక్తి అని,ఎమ్మెల్యేగా,ఎంపీగా అనేక పర్యాయాలు ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రజా సమస్యల పట్ల నిరంతరం అసెంబ్లీలో, పార్లమెంటులో తనదైన శైలిలో గళం విప్పి మాట్లాడేవాడని వారన్నారు. గీత కార్మిక సంక్షేమం కోసం దున్నేవానికి భూమి కావాలని గీసేవానికి చెట్టు కావాలనే నినాదంతో ఆనాడు ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించి గీత కార్మికుల పెన్షన్, అజార్ మామల,తాటి ఈత వనం పెంచుటకు ఐదు ఎకరాలు భూమి గీత కార్మికులు కావాలని అనేక పోరాటాలు నిర్వహించి అందులో గీత కార్మికులను భాగస్వామ్యం చేసినటు వంటి వ్యక్తి కామ్రేడ్ ధర్మబిక్షం అన్నారు.నేటి తరం ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తుంచుకొని మనమందరం ఆయన అడుగుజాడల్లోముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గీతా పనివాళ్ల సంఘం మిర్యాలగూడ మండల.నాయకులు గువ్వల అంజయ్య బంటు వెంకటయ్య బంటు సైదులు హనుమంతు బంటు సైదులు దుండిగాల వినయ్ మల్లెబోయిన సైదులు నల్ల కంట్ల వెంకటయ్య ఉషానమ్మ లక్ష్మమ్మ రాములమ్మ గోవిందమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ కేటాయింపుల్లో గిరిజనులకు తీవ్ర అన్యాయం...

## జిపిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడిత్యా శంకర్ నాయక్

నల్గొండ మార్చి 26 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో గిరిజన ప్రజా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమావత్ దినేష్ నాయక్ అధ్యక్షతన ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గిరిజన ప్రజా సమాఖ్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు వడిత్య శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వడిత్య శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో గిరిజనులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.అదేవిధంగా గిరిజనుల హక్కులు, అభివృద్ధి కోసం కీలక డిమాండ్లు చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ-ఎస్టీ కమిషన్‌ను కలిపి నిర్వహించకుండా, గిరిజనుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీని ద్వారా గిరిజనులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్లేన్ ఏరియాల్లో నివసిస్తున్న గిరిజనులకు, జిల్లాలను యూనిట్‌గా పరిగణించి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని సూచించారు. దీని వల్ల గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం



పెరుగుతుందని పేర్కొన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం సరైన విధంగా కేటాయించి వినియోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏప్రిల్ 19న హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్య సమావేశం ముఖ్య కార్యక్రమం నిర్వహించును

.గిరిజన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది అని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమానికి గిరిజన ప్రజాపతినిధులు అతిథులు మేధావులు కళాకారులు విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య కార్యదర్శి జటావత్ సంతోష్ నాయక్, జీవీఎస్ రాష్ట్ర కార్యదర్శి ధీరావత్ రమేష్ నాయక్, జిపిఎస్ నాయకులు మూడవత్ దీప్లా నాయక్, కాట్రో భాను ప్రసాద్ నాయక్, వాంకుడోత్ గణేష్ నాయక్, బనావత్ సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొట్టమొదటి మున్సిపల్ బడ్జెట్ సమావేశం

## అంచనా ఆదాయం 76.90 కోట్లు.. అంచనా వ్యయం 79.70 కోట్లు

## ఆమోదముద్ర వేసిన కౌన్సిల్

మిర్యాలగూడ, మార్చి 26,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మున్సిపల్ నూతన పాలకవర్గం ఏర్పడిన తర్వాత



మొట్టమొదటి బడ్జెట్ సమావేశం గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.2026 -27 ఆర్థిక సంవత్సరానికి గాను అంచనా ఆదాయం 7688.50 లక్షలుగా, అంచనా వ్యయం 7970.50 లక్షలు గా బడ్జెట్ రూపకల్పన చేశారు. ప్రతిపాదనలు ఇలా ఉన్నాయి. పన్నుల ద్వారా 1692 లక్షల రూపాయలు, పన్నేతర ఆదాయం920.50 లక్షల రూపాయలు, డిపాజిట్లు అడ్వాన్సుల ద్వారా 220 లక్షల రూపాయలు, గ్రాంట్లు ద్వారా 4856 లక్షల రూపాయలు మొత్తంగా7688.50 లక్షల రూపాయల ఆదాయం సమకూరనున్నట్లు అంచనా వేశారు. వ్యయం విషయానికి వస్తే చార్జ్ వ్యయం 2025.45 లక్షలు, ఇతర నిర్వహణ వ్యయం 488.05 లక్షల రూపాయలు, డిపాజిట్లు అడ్వాన్సులు 220 లక్షలు రూపాయలు, మున్సిపల్ పన్నుల నుండి అభివృద్ధి పనులకు 381 లక్షల రూపాయలు, గ్రాంట్లు 4856 లక్షల రూపాయలు మొత్తంగా 7970.50 లక్షల రూపాయలు వ్యయం గా బడ్జెట్ రూపొందించగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సుధా



బాలకృష్ణ మాట్లాడుతూ ఎలాంటి విభేదాలు లేకుండా పట్టణ అభివృద్ధికి అందరూ కలిసి రావాలని కోరారు. ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే అధికారుల దృష్టికి తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ అధికారులు సిబ్బంది పట్టణ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించి తోడ్పడాలని కోరారు. కమిషనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులు జరగాలంటే పన్నుల వసూళ్ల పై దృష్టి సారించాలని కోరారు. మొండి బకాయి దారులపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు చేపట్టి సకాలంలో బకాయిలు వసూలు అయ్యేలా కృషి చేసినందుకు అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, డి ఈ వెంకన్న, రెవెన్యూ అధికారి జ్ఞానేశ్వరి, టీఎంసీ బక్కయ్య, అధికారులు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# చిన్నారులను కుక్కల దాడి

### నాలుగెళ్ల చిన్నారి కనుగుడ్డు పీకేసి కరిచిన కుక్కలు

### మున్సిపల్ కమిషనర్ నీ బాధ్యుని చేస్తూ పట్టణ ప్రజల రాస్తారోకో,ధర్నాలు

భువనగిరి,మార్చ్ 26

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో,ఇంటి బయట విధిలో ఆడుకుంటున్న నాలుగు సంవత్సరాల బాలుడి పై కుక్క దాడి చేసికరిచింది ఈ దాడిలో బాలుడి, కన్నుగుడ్డును కుక్కలు పీకేశాయి. ఈ సంఘటన గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపల్ పట్టణంలో 32వ వార్డు





తారకరామనగర్ లో చోటు చేసుకుంది. 32వ వార్డు తారకరామనగర్ లో నివాసముంటున్న సందెల రాహుల్ - శ్రావణి కుమారుడు సందెల ప్రియాంకతో తమ ఇంటి ఆవరణలో ఆడుకుంటున్నాడు. అకస్మాత్తుగా అక్కడికి వచ్చిన కుక్క బాలుడు పై దాడి చేసి కన్ను గుడ్డును పీకేసి తీవ్రంగా గాయపరిచింది. దీంతో తల్లిదండ్రులు హుటాహుటిన భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ లోని కంటి ఆసుపత్రికి వెళ్లాలని వైద్యులు సూచించడంతో హైదరాబాద్ కంటి ఆసుపత్రికి చిన్నారిని తీసుకెళ్లారు. ఇదే సమయంలో ఆర్ బి నగర్ లో కూడా చిన్నారులపై దాడి చేసినట్లుగా సమాచారం. కుక్కలు విపరీతంగా రోడ్ల పై తిరుగుతున్నా మున్సిపాలిటీ అధికారులు వాటిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇటీవల కుక్క దాడిలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక మరణాలు నమోదు అవుతున్నాయి. అయినా అధికారులు మొద్దు నిద్రవేయడం లేదని పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తు గురువారం సాయంత్రం రోడ్డు మీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం కారణంగానే పట్టణంలో చిన్న పిల్లలపై కుక్కలు దాడి చేస్తున్నాయని , ఇంత జరిగిన కమిషనర్ స్పందన లేకుండా హైదరాబాదులో ఉంటూ ఉత్సాహ విగ్రహంలా భువనగిరి మున్సిపల్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారని అలాంటి వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## పాడి పశువులను అపహరించిన దుండగులు

### దుండగుల హల్ చల్...పాడి పశువులే టార్గెట్

నాంపల్లి, మార్చి,26(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో నివసించే రైతులు కొత్తగొల్ల శంకరయ్య పశువుల కొట్టంలో ఒక ఆవు, కోడె అదేవిధంగా పెరుమాండ్ల శ్రీనయ్య పశువుల కొట్టంలో ఒక ఆవుపెయ్య ను పశువుల పాకలో కట్టేసి ఉన్న పశువులను బుధవారం అర్ధరాత్రి కొంత మంది గుర్తుతెలియని దుండగులు పశువులను అపహరించి ఆటోలో అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. పాడిపశువులే టార్గెట్ చేస్తున్నారు. దీనిపై బాధిత రైతులు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అపహరణకు గురైన పశువుల విలువ దాదాపు రూ.2లక్షలు ఉంటుంది. రైతులు పొలం దగ్గర పశువుల పాకలో కట్టేసి ఉన్న పశువులకు తగిన జాగ్రత్తలు వహించాలని ఎస్సై కే లింగారెడ్డి తెలిపారు



# అంగన్వాడీ కేంద్రానికి ఎస్ బి ఐ చేయూత

### పలు ఉపకారణాల అందజేత

మిర్యాలగూడ,మార్చి 26, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టులోని యాద్గార్పల్లి -1 అంగన్వాడి కేంద్రంకు పాన్ ఇండియా, ఎస్బిఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సిఎస్ఆర్) లో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ ఆధ్వర్యం లో పిల్లలకు అవసరమైన రైస్ కుక్కర్,వాటర్ ఫిల్టర్, స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు, స్టీల్ కప్పులు, పలకలు, ఎల్ఇడి టీవీ, పుస్తకాలు, పెన్సిల్లు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. సిడిపిఓ రేఖల మమత మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు ఎస్బిఐ సహకారంతో అందించిన అనేక ఉపకరణాలు అంగన్వాడి కేంద్రానికి చాలా ఉపయోగపడతాయని పిల్లల పోషణ విద్యాభివృద్ధికి చాలా ఉపయోగ పడతాయని మిత్రా హోలీస్టిక్స్ హెల్త్ సొసైటీ వారికి మరియు కార్య క్రమంలో పాల్గొన్న రాజీవ్ చౌక్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ నరేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతీరోజు అంగన్వాడి కేంద్రాలలోని ప్రీ స్కూల్ కు పంపించాలని ప్రైవేటు స్కూళ్లకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీస్కూల్ సిలబస్ నేర్పించబడుచున్నది కావున అంగన్వాడి కేంద్రాలకు ఎస్బిఐ సహకారంతో అందిన ఉపకరణాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మిత్ర హోలీస్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి పిల్లలకు తినే ప్లేట్లు, వాటర్ బాటిల్లు, బ్యాగులు పంపిణీ చేశారు.







ఎస్బిఐ మేనేజర్ నరేంద్ర పిల్లలకుఎల్ఈడి టీవీలను అందజేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వి. హేమాదేవి. అంగన్వాడీ టీచర్లు కె.భాగ్యలక్ష్మి, జె. లక్ష్మి, సత్యలక్ష్మి, ఎస్కె.నాగూర్ బి, హెల్త్ డిపార్ట్మెంట్, ఆయమ్మలు ప్రీ స్కూల్ పిల్లలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించడమే

### కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన రిలే నిరాహార దీక్ష

### - భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్.

చిలుకూరు మార్చి 26 ( ప్రజా జ్యోతి )

మండలం లోని రామాపురం గ్రామానికి చెందిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గురువారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద 'కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి' నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిందని, ముఖ్యంగా అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 పూర్తిస్థాయిలో అమలు చేస్తామని,ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని,తన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముందుకు రాకపోవడం దురదృష్టకరమని ముఖ్యంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు హామీ మేరకు రాష్ట్రంలో 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ముఖ్యమంత్రి చైర్మన్ గా,శాసనసభ కమిటీని, డీజీపీ కన్వీనర్ గా కార్యనిర్వాహక కమిటీని నియమించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను గుర్తించి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకుంటే 'తమ న్యాయమైన కోర్కెలను తీర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వికలాంగులను ఏకం చేసి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని గిద్దె రాజేష్ స్పష్టం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో కాంగ్రెస్ మేనిఫెస్టో సాధన సమితి ముఖ్య నాయకులు చెరుకు నాగభూషణం,ఎం నరసింహ గౌడ్,మొహమ్మద్ మున్నా,షేక్ నయీమ్,వి.భారతి ప్రసాద్ ,వంశరాజ్ రామచంద్ర మరుగుజ్జు,మల్లేష్ లెప్రసి,రమేష్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్,మరుగుజ్జు సైదులు,వేణు గౌడ్,ఉదయ్,అసోసియేషన్ నాయకులు,ఉస్మానియా యూనివర్సిటీ దివ్యాంగుల నాయకులు అశోక్ రాము తీవ్ర వైకల్యం గల వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొనగా, ఈ దీక్ష కు తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్,బిఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠా గోపాల్,వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ మహేష్ నాయక్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,బిజెపి వికలాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు,జవాబు ఛానల్ నల్గొండ శ్రీనివాసులు,బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ, సిపిఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,బీసీ సంఘం నేత చిరంజీవులు,ప్రజా గాయకురాలు విమలక్క హాజరై మద్దతు తెలిపారు.

